విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

గురువారం 3 అక్టోబరు 2024 8 పేజీలు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

- ప్రాయశ్చిత్త దీక్ష విరమణ

- స్వామివారికి ప్రత్యేక పూజలు

వార్త మెయిన్‌లో

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

- కలెక్టర్ సుమిత్ కుమార్

- విజయవాడ వరదల్లో సేవలందించిన పారిశుద్ధ్య కార్మికులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-చిత్తూరు: విజయవాడ వరదల్లో చిత్తూరు నగరపాలక సంస్థ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, మేయర్ ఎస్.అముద చెప్పారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా విజయవాడ వరదల్లో సహాయక చర్యల్లో పాల్గొన్న నగరపాలక పారిశుద్ధ్య కార్మికులను బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ మాట్లాడుతూ.. విజయవాడ వరదల్లో సహాయ చర్యల్లో చిత్తూరు నగరపాలక సంస్థ నుంచి 70 మంది కార్మికులు, అధికారులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మేమంతా కలిసి 16వ వార్డులో పారిశుద్ధ్య

2లో

విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేట్ పరం చేస్తే

ప్రభుత్వాలకు పతనం తప్పదు

ఇది మంచి ప్రభుత్వమా లేక ముంచే ప్రభుత్వమా । హామీలు అమలు పరుస్తారా... హామీలకు పంగనామాలు పెడతారా

రెండో రోజు రిలే నిరసన దీక్షకు కార్మిక సంఘాల సంఘీభావం

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా విశాఖ ఉక్కు పరిరక్షణ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా రెండవ రోజు తిరుపతి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ, సీఐటీయూ ఉభయ కార్మిక సంఘాలు సంఘీభావంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, కే.రాధాకృష్ణ. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు టి.సుబ్రహ్మణ్యంలు మాట్లాడుతూ రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పండుగలు జరుపుకున్నారని,ప్రధానమైన సమస్యలపై స్పందించడం లేదని ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రత్యేక అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపుతామని పూర్తిస్థాయి సామర్థ్యంతో నడుపుతామని ఎన్నికలలో హామీలు ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కనీసం స్పందించడం లేదని ఇది చాలా దుర్మార్గమని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు 4200 మంది గేట్ పాసులు రిటన్ తీసుకున్నా, రెగ్యులర్ ఉద్యోగులు 2500మందికి వీఆర్ఎస్ ఇచ్చి బలవంతంగా ఇళ్లకు పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నా ..500 మంది రెగ్యులర్ ఉద్యోగులను డిప్యూటేషన్ పై ఇతర సంస్థలకు బదిలీ చేయాలని ప్రయత్నం చేస్తున్న విశాఖ ఉక్కు భూములను కారు చౌకగా అమ్మి వేస్తున్నారు.విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సామర్థ్యం 75 లక్షల టన్నుల నుంచి 40 లక్షల టన్నులకు తగ్గించి వేసినా, సొంత నిధులు కేటాయించకపోయినా బ్యాంకు గ్యారంటీ ఇవ్వకపోయినా కనీసం స్పందించకపోవడం చాలా దుర్మార్గమని దీనిపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను స్పందించకపోవడం చూస్తుంటే కేంద్రంలో నరేంద్ర మోడీకి భయపడి ప్రశ్నించే ధైర్యం లేక చేతులు కట్టుకొని కూర్చున్నారని అనిపిస్తోందని ఎప్పటికైనా వారు స్పందించాలని డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని విలీనం చేయమని కోరుతున్నా,విలీనం చేయటానికి ఒక పైసా కూడా ఖర్చు లేకపోయినా, మన రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బాజీ పరిశ్రమల సహాయ కేంద్ర మంత్రి, సెయిల్‌లో విలీనం చేయడానికి సాంకేతిక కారణాలు కల్పిస్తున్నాయిని ప్రకటించినా కనీసం నరేంద్ర మోడీని కేంద్ర ప్రభుత్వాన్ని పల్లెత్తు మాట మాట్లాడే ధైర్యం లేకపోవడం

2లో

నేడు శ్రీవారి బ్రహ్మోత్సవ అంకురార్పణం

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్: తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అక్టోబర్ 4 నుండి 12 వరకు జరగనున్న దృష్ట్యా, అక్టోబరు 03 రాత్రి 7 నుండి 8 గంటల వరకు శాస్త్రోక్తంగా అంకురార్పణం జరుగనుంది. వైఖానస ఆగమంలోని క్రతువుల్లో అంకురార్పణం లేదా బీజవాపనం అత్యంత ముఖ్యమైనది. ఏదైనా ఉత్సవం నిర్వహించే ముందు అది విజయవంతం కావాలని కోరుతూ స్వామివారిని ప్రార్థించేందుకు అంకురార్పణం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షిస్తారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటుతారు. నవధాన్యాలకు మొలకలొచ్చేవరకు నీరు పోస్తారు. అంకురాలను ఆరోపింపజేసే కార్యక్రమం కాబట్టి ఇది అంకురార్పణం అయింది. అంకురార్పణం అంటే విత్తనం మొలకెత్తడం. సాధారణంగా సాయంత్రం వేళలో అంకురార్పణాన్ని నిర్వహిస్తారు. సత్యకారుడైన చంద్రుని కాంతిలో ఈ బీజాలు మొలకెత్తుతాయి.ఈ విత్తనాలు ఎంత బాగా మొలకెత్తితే అంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించబడతాయి అన్నది నమ్మకం. అంకురార్పణ ఘట్టం తరువాత రంగనాయకుల మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. ఈ ఘట్టంతో తిరుమల శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవ ఏర్పాట్లకు నాంది పలికినట్లు అవుతుంది.

ఖైదీలు సత్ ప్రవర్తనతో మెలగాలి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు పొందవచ్చు

- జిల్లా ప్రధానన్యాయమూర్తి

3లో

పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివి

(మొదటి పేజీ తరువాయి) కార్యక్రమాలు నిర్వహించారు. కార్మికులు ఎంతో శ్రమకోర్చి తక్కువ సమయంలోనే వార్డు మొత్తాన్ని శుభ్రం చేశారు. వరదల్లో పారిశుద్ధ్య కార్మికులు సేవలు మర్చిపోలేనివని.. వారి సేవలను గుర్తించి వారికి చిరు సత్కారం చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పారిశుద్ధ్య కార్మికుల సేవలను కొనియాడారు. వరదల్లో సేవలందించిన కార్మికుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు రెండు జతల సమదుస్తులు, మిఠాయిలు అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విద్యాధరి, అసిస్టెంట్ కలెక్టర్ హిమవంశీ, నగర కమిషనర్ పి.నరసింహ ప్రసాద్, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా అనిల్ కుమార్ నాయక్, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, నగరపాలక అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు వీరు నగరపాలక కార్యాలయంలోని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్వచ్ఛతాహీ సేవా -2024 కార్యక్రమంలో భాగంగా నగరంలోని పురపాలక పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎమ్మెల్యే, మేయర్, కమిషనర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందించారు. ఈ సందర్భంగా మేయర్ ఎస్. అముద గాంధీ పుట్టిన దేశంఅనే గీతాన్ని ఆలపించారు.

ప్రభుత్వాలకు పతనం తప్పదు

(మొదటి పేజీ తరువాయి) చాలా సిగ్గుచేటు అయిన విషయమని వారు అన్నారు. అలాగే సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటి అమలుపరచడం లేదని హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం బోర్డు ఏర్పాటు చేయలేదని, రవాణా కార్మికులకు ఆటో కార్మికులకు ఎలాంటి చర్యలు చేపట్టలేదని, బ్యాడ్జీ కలిగిన ప్రతి కార్మికుడికి 15,000 రూపాయలు ఇస్తామని వాహనాల కొనుగోలులు ఐదు పర్సెంట్ సబ్సిడీని ఇస్తామని ప్రకటించిన ఏ ఒక్కటి అమలు చేయలేదని అలాగే భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీపై కూడా ఎలాంటి చర్యలు లేవని,అలాగే మద్యం నూతన పాలసీ వల్ల మరింత ఇబ్బందులు తలెత్తుతున్నాయని తిరుపతిని మధ్యరహిత ప్రాంతంగా ప్రకటించాల్సింది పోయి దాదాపుగా 32 మద్యం షాపులకు అనుమతి ఇవ్వడం అనేది చాలా దుర్మార్గమని గత ప్రభుత్వం మాదిరిగానే మద్యం నుంచి వచ్చే డబ్బులతో ప్రభుత్వాన్ని నడపాలని,తెలుగుదేశం ప్రభుత్వం కూడా ప్రయత్నించడం చాలా సిగ్గుచేటు అయిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి విశ్వనాథం, ఏఐటీయూసీ జిల్లా ఆఫీస్ బెరర్స్ శ్రీరాములు, కేవై రాజా, శివ, సిహెచ్ శివకుమార్ ,ఉదయ్ కుమార్, వెంకటేష్, సురేష్, రవి బాబు, శ్రీనివాసులు, ప్రమీల,పద్మనాభం ప్రమీల సీఐటీయూ నాయకులు బుజ్జి, భాస్కర్, ఉమాపతి, మురళి, రఘుబాబు,రాజు,ప్రజా సంఘాల నాయకులు హేమలత,నాగరాజు, నవీన్, ప్రవీణ్, మంజుల, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో..

విశాలాంధ్ర-చిత్తూరు: విశాఖ స్టీల్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఏఐటియుసి సీఐటీయూ ప్రజా సంఘాల పిలుపు మేరకు బుధవారం చిత్తూరు లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఏఐటియుసి సిఐటియు, డి హెచ్ పి ఎస్,ఏఐఎస్ఎఫ్ ,నాయకులు దీక్ష చేపట్టారు ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.నాగరాజు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కాంచివరం సురేంద్రన్, ఏఐటియుసి నగర కార్యదర్శి దాసరి చంద్ర, ఏఐటియుసి వర్కింగ్ ప్రెసిడెంట్ కె.రమాదేవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్ ,డిహెచ్పిఎస్ నాయకులు వి.దామోదరంలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో అన్ని వర్గాల ప్రజలు, విద్యార్థులు, యువకులు ప్రాణ త్యాగాలు చేసిన ఫలితంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ఏర్పడిందని తద్వారా ప్రత్యక్షంగా 40,000 మంది కార్మిక కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని, పరోక్షంగా స్టీల్ ప్లాంట్ ఆధారపడి వేలాదిమంది ఉపాధి పొందుతున్నారని, లాభాల్లో ఉన్నటువంటి స్టీల్ ప్లాంట్ ను ఏదో కుంటి సాకులు చెప్పి ఆదానే, అంబానిలకు కట్టబెట్టి విశాఖ స్టీల్ పై ఆధారపడిన వేలాది మంది కుటుంబాలను సర్వనాశనం చేయడానికి ప్రయత్నిస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంన్నికి దానికి తలలూపుతున్న ప్రభుత్వాలకు రానున్న రోజుల్లో కాలం చెల్లినట్టేనని నాయకులు హెచ్చరించారు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రైవేటీకరణ ఆపకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు బి.ఆరుముగం రెడ్డి, ఎం.విజయకుమార్, పి.రఘు, ఏఐఎస్ఎఫ్ నాయకులు సాయి, సత్య సిఐటియు నాయకులు జ్యోతి వెంకటేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మర్ స్టోరేజీలో శవమై తేలిన చిన్నారి ఆస్పియా

విశాలాంధ్ర-పుంగనూరు: చిన్నారి అస్పియా (7) పట్టణంలోని సమ్మర్ స్టోరేజీలో శవమై తేలడంతో కిడ్నాప్ వ్యవహారం కథ సుఖాంతమైంది గత నెల 29వ తేదీ సాయంత్రం ఏడు గంటల సమయంలో ఇంటిముందు ఆడుకుంటూ అదృశ్యమైన చిన్నారి బుధవారం మధ్యాహ్నం సుమారు 12:30 గంటల మధ్యలో శవమై కనిపించింది. అయితే చిన్నారి అస్పియా మిస్సింగ్ మిస్టరీని జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ సవాల్గా తీసుకొని మూడు రోజుల నుండి ముగ్గురు డిఎస్పీలు ఐదు మంది సీఐలు 11 బృందాలుగా ఏర్పడి తనిఖీలు నిర్వహించిన ఫలితం లేకపోయింది. మంగళవారం సాయంత్రం అనంతపురం రేంజ్ డీఐజీ షిముషి బాజ్ పేయ్ పుంగనూరు చేరుకొని చిన్నారి మిస్సింగ్ గురించి జిల్లా ఎస్పీ మరియు డిఎస్పీలు సిఐలు ఎస్ఐలతో సమీక్ష నిర్వహించడం జరిగింది. గత మూడు రోజులు నుండి పట్టణ యువతతో పోలీస్ సిబ్బంది రాత్రి పగలు ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టిన ఫలితం లేకపోయింది. అయితే చిన్నారి సమ్మర్ స్టోరేజ్లో శవమై కనిపించడంతో మరో మిస్టరీకి దారితీస్తుంది చిన్నారిని ఎవరైనా హతమార్చి నీళ్లలో పారవేశారా అన్న కోణంలో పోలీసులు ఇప్పటికే తదుపరి దర్యాప్తును కొనసాగించాల్సి ఉంది. చిన్నారి మృతి పట్ల పుంగనూరు పట్టణంలో ప్రతి కుటుంబంలోనూ విషాదఛాయలు అలుముకున్నాయి సమ్మర్ స్టోరేజ్ ప్రాంతానికి ప్రజలు తండోపతండాలుగా తరలివచ్చి నివ్వరిపోయారు. పోస్టుమార్టం కొరకు చిన్నారి మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ పుంగునూరు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి ఆయన స్వయ పర్యవేక్షణలో పోస్టుమార్టం చేయడం జరిగింది. పూర్తి వివరాలు దర్యాప్త అనంతరం తెలియజేస్తామని పోలీసులు తెలిపారు. చిన్నారిని హత్య చేసిన వారిని వదలకూడదని స్థానికులు ఆవేశంతో పోలీసులతో వాగ్వాదం చేయడం జరిగింది. ఈ కేసును చేదించి నిందితులకు ఉరిశిక్ష విధించాలని స్థానికులు ముక్తకంఠంతో పేర్కొన్నారు.

అస్పియా మృతి కేసులో అనుమానితులను గుర్తించలేదు: ఎస్పీ మణికంఠ చందోల్

విశాలాంధ్ర-పుంగనూరు: చిన్నారి ఆస్పియా7 మృతిపై జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ ప్రభుత్వ వైద్యశాల ఎదుట మీడియాతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 29వ తేదీన అదృశ్యమైన చిన్నారి కోసం గత మూడు రోజులుగా 11 బృందాలతో గాలింపు చర్యలు చేపట్టడం జరిగిందన్నారు కానీ పట్టణంలోని ఎన్ఎస్ పెట్టలో ఉన్న సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులో శవమై కనిపించడం జరిగిందన్నారు. చిన్నారి ఇంటి నుండి ఈ ప్రాంతానికి సుమారు మూడు కిలోమీటర్లు ఉంటుందన్నారు. ఏ కోణంలో చిన్నారి మృతి చెందింది అని ఇప్పటికే బృందాలుగా పట్టణంలో క్లూస్ టీం పనిచేస్తుందన్నారు. చిన్నారి మృతి దేహానికి పోస్టుమార్టం పూర్తి కావడం జరిగిందని తిరుపతి ల్యాబ్ కు ఆనవాయువుల గురించి పంపి ల్యాబ్ ఇచ్చిన రిపోర్ట్ మేరకు అంతలోగా డాక్టర్ ఇచ్చే రిపోర్టును ఆధారంగా చేసుకుని ఈ కేసు మిస్టరీని ఛేదించడానికి పనిచేయడం జరుగుతుందన్నారు. చిన్నారి మృతి దేహం పైన ఎలాంటి గాయాలు లేవన్నారు. ఇంతవరకు ఏ వ్యక్తి పైన అనుమానాలు లేవని ఎవర్ని గుర్తించలేదని తెలియజేశారు. పూర్తి వివరాలు దర్యాప్తనంతరం తెలియజేస్తామన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-పెద్దపంజాణి: మండల కేంద్రంలోని పెద్దపంజాణి బిజెపి పార్టీ ఆఫీసు లో బుధవారం గాంధీ జయంతి వేడుకలలో మండల బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి గడిదేశి వెంకటరమణ ఆధ్వర్యంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు అనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో రోగులకి బ్రెడ్ అరటి పండ్లు ఆపిల్ కాయలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడానికి గాంధీజీ ఎంతో కృషి చేశారు ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలన్నారు గాంధీతోపాటు ఎంతో మంది నాయకులు స్వతంత్రం కోసం పోరాడారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నక్క రామచంద్రయ్య జిల్లా ఓబీసీ మోర్చా కోశాధికారి సొన్నేపల్లి శ్రీనివాస్ యాదవ్ కిసాన్ మోర్చా జిల్లా మార్కెట్ యార్డ్ సెల్ కన్వీనర్ పగడాల ప్రభాకర్ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకట్రామి రెడ్డి మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు పాండురంగ చారి మండల స్వచ్ఛభారత అధ్యక్షులు బాలసుబ్రమణ్యం సుబ్బన్న శివయ్య గడ్డురు చిన్న వెంకటరమణ చిన్నారి కుంట మునుస్వామి మద్దలగుంట గ్రామానికి చెందిన చెన్నకేశవులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నూతన మద్యం షాపులకు దరఖాస్తులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: నూతన మద్యం షాపులకు దరఖాస్తులను కార్వేటినగరం ఎక్సైజ్ కార్యాలయంలో అందజేయవచ్చని ఇన్చార్జి సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో కార్వేటి నగరం మండలంలో 3, శ్రీరంగరాజపురంలో 2, వెదురు కుప్పంలో 2, పాలసముద్రంలో 1 చొప్పున ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ దరఖాస్తులు ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఆన్ లైన్ లో గాని ఆఫ్ లైన్ లో గాని దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తుదారుడు 2 లక్షల రూపాయలు డిపాజిట్ కట్టాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మద్యం షాపు వచ్చినవారు మొదటి సంవత్సరం 55 లక్షలు చెల్లించాల్సి ఉంటుందని, రెండవ సంవత్సరం 60 లక్షలు 50 వేలు చెల్లించవలన్నారు. వివరాలకు 9440360014 నంబరును సంప్రదించాలన్నారు.

జాతిపిత కు ఘన నివాళి

విశాలాంధ్ర-వి.కోట: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సచివాలయాలలో మహాత్మా గాంధీ చిత్రపటాలు ఉంచి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మండలంలో అన్ని మాంసాహార దుకాణాలు మూసివేశారు. అంతేకాక మాంసాహార హెూటళ్ల ను యజమానులే స్వయంగా మూసివేసి జాతిపిత ఆశయాలను స్మరించుకున్నారు.

చల్లా బాబు పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-చౌడేపల్లి: శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈనెల 4 నుంచి 12 వరకు దసరా నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. ఈ నెల 11న పుంగనూరు. నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చల్లా రామచంద్రారెడ్డి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. దీంతో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి (చిట్టి) బుధవారం బోయకొండలో పర్యటన ప్రాంతాలను పర్యవేక్షించారు. అనంతరం ఆలయ ఈవో ఉప కమిషనర్ ఏకాంబరంతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయకొండ సుబ్బు పవన్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత స్కౌట్స్ మాస్టర్లదే

జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ వి.శేఖర్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ప్రతి పాఠశాలలో స్కౌట్ అండ్ గైడ్స్ యూనిట్లు ఏర్పాటు చేసి, విద్యార్థులకు చిన్నతనం నుండే సేవాభావం, క్రమశిక్షణ, దేశభక్తి వంటి ఉన్నత విలువలు అలవరిచేందుకు స్కౌట్స్ మాస్టర్లు కృషి చేయాలను తిరుపతి జిల్లా విద్యాశాఖధికారి డాక్టర్ వి.శేఖర్ కోరారు. తిరుచానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న స్కౌట్ మాస్టర్ల అడ్వాన్స్ కోర్స్ శిక్షణా కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. అనంతరం విద్యాశాఖధికారి డాక్టర్ వి.శేఖర్ మాట్లాడుతూ స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లు ఉన్న పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో నడుచుకుంటూన్నారని, విద్యార్థుల, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను తప్పక స్కౌట్స్ అండ్ గైడ్స్ చేర్పించాలని కోరారు. జిల్లా కార్యదర్శి జయరాం మాట్లాడుతూ ఉన్నత శిక్షణలో భాగంగా గుడారాల నిర్మాణం, వివిధ రకరకాల ముడులు, ప్రథమ చికిత్స, బయలు అడవులలో ఉపయోగించడం, కవాతులో వివిధ రకాలు, వంట చేయడం, పరిసరాల పరిశుభ్రత, బృందం కార్యనిర్వహిణ, వివిధ పురస్కారాలు పత్రాలు, దరఖాస్తులు పూరించడంలో మెలుకువలు గురించి జాతీయ శాఖ నియమాల ప్రకారమే నేర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని మహాత్ముని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాష్ట్ర శిక్షణా శిభిరాధికారి శివనాగి రెడ్డి నుండి పరిశీలించి, పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. తిరుపతి, చిత్తూరు జిల్లా నుండి విచ్చేసిన స్కౌట్స్ మాస్టర్లకు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 4 వరకు శిక్షణా కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా కమిషనర్ ఎం. ఎం. రెడ్డి, జిల్లా ఉపాధక్షులు కుప్పిరెడ్డి, రాష్ట్ర నిర్వాహక సహాయ కమిషనర్ కోటేశ్వరరావు, బాలి ప్రసాద్, వెంకటేశ్వర్లు, వెంకటముని, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మురళి తదితరులు పాల్గొన్నారు.

నాటు సారాపై కూటమి ప్రభుత్వం ఉక్కు పాదం

విశాలాంధ్ర-గుడిపాల: చిత్తూరు నియోజకవర్గం గుడిపాల మండలంలోని రాసనపల్లిలో అక్రమ నాటు సారా, కర్ణాటక మద్యం గత ప్రభుత్వంలో విచ్చలవిడిగా కొనసాగింది ఇకపై ఉపేక్షించేది లేదు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్.. బుధవారం మధ్యాహ్నం ఒంటిగంటకు లక్ష్మీ నగర్ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయం నందు గల ప్రజా దర్బార్లో జాతిపిత గాంధీ జయంతి సందర్భంగా అహింస మరియు యువత మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణపై చిత్తూరు నియోజక వర్గ పరిధిలో గల సీఐలతో కలిసి మీడియా ముఖంగా సందేశమిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో రాసనపల్లిలోనే కాదు నియోజకవర్గ వ్యాప్తంగా అక్రమ సారా, గంజాయి ఇతర మత్తు పదార్థాల అమ్మకాలు వాడకంపై పూర్తిస్థాయిలో నిగా పెట్టమన్నారు. పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామన్నారు. అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సీఎం చంద్రబాబు నాయుడు అక్రమార్కులను సహించరని గుర్తు చేశారు. పారదర్శక పాలన అందిస్తామన్నారు. వన్ టౌన్ టూ టౌన్ సిఐలు శ్రీ జయరామయ్య నెట్టి కంటయ్య, వెస్ట్, ఈస్ట్ సిఐలు శ్రీధర్ నాయుడు శ్రీనివాసరావు, ట్రాఫిక్ సిఐ నిత్య బాబు మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలా పాలకు పాల్పడిన వారిని పట్టుకున్నప్పుడు ఎమ్మెల్యే నుండి ఒక ఫోన్ కూడా విడిపించమని రాలేదన్నారు. విధి నిర్వహణలో పారదర్శకంగా వ్యవహరించమని పోలీసులకు ఎమ్మెల్యే సూచనలు ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు పోలీసులు సిబ్బంది, టిడిపి చిత్తూరు నియోజకవర్గ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్ చౌదరి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

బాలిక అనుమానాస్పద మృతిపై సమగ్రవిచారణ చేపట్టాలి - సిపిఐ

విశాలాంధ్ర-పుంగనూరు: పుంగనూరు పట్టణంలో అపహరణకు గురైన అస్పియా అనుమానాస్పద మృతిపై జ్యుడిషియల్ విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డా.టి.జనార్దన్,ఎఐఎస్ఎఫ్ నేత మున్నా డిమాండ్ చేశారు.మూడు రోజులకు మునుపు జరిగిన బాలిక అపహరణ సంఘటన పుంగనూరు తో పాటు జిల్లా వ్యాపితం సంచలనం రేపి తీవ్ర ఉత్కంఠ నెలకొనిందని పేర్కొన్నారు. జిల్లా ఎస్పి సైతం ప్రత్యేక చొరవ చూపి కేసు దర్యాప్తుకు పూనుకొన్నా బాలికను రక్షించ లేక పోయారని తెలిపారు. పసి పిల్లలను అమానుషంగా హతమార్చే పైశాచిక ప్రవృత్తి గల హంతకులను ఛేదించి పట్టుకొని శిక్షించాలని వారు కోరారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గాంధీజీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్. ఎస్.బత్తెయ్య నాయుడు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్యం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వెంకటమునీ, గోపి, మోహన్, నాగూరయ్య, శివయ్య, బాణమ్మ, వానమ్మ, చిరంజీవి, ఆర్ముగం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తిరుపతిని మద్యరహిత ప్రాంతంగా ప్రకటించాలి

- తిరుపతిలో అత్యధిక బ్రాందీ షాపులు పెట్టడం చంద్రన్నకు తగదు

- మహిళా సమాఖ్య నాయకులు హెచ్చరిక

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే అత్యధికంగా తిరుపతి జిల్లాలో మద్యం షాపులు ఏర్పాటు చేయడం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచిది కాదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు జయలక్ష్మి, నదియా మంజుల హెచ్చరించారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర సమితి పిలుపు మేరకు తిరుపతిని మద్య రహిత ప్రాంతంగా ప్రకటించాలని కోరుతూ గాంధీ విగ్రహం వద్ద మహిళలు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన జయలక్ష్మి మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలను పక్కకు పెట్టి మద్యం ద్వారా వచ్చే ఆదాయంతో ప్రభుత్వాన్ని నడపాలని చూడడం అత్యంత దారుణమన్నారు. మొదటి నుండి చంద్రబాబుకు అబద్ధాలు చెప్పడం అలవాటుగా మారిందని అందులో భాగంగానే మహిళలను మోసం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి.నదియా, ఎన్.మంజుల మాట్లాడుతూ తిరుపతి అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రం అని ఇలాంటి పుణ్యక్షేత్రంలో మద్యం లేకుండా చేయాల్సిన బాధ్యత చంద్రబాబుపై ఉందని కానీ రాష్ట్రంలోనే అత్యధికంగా మద్యం షాపులను ఏర్పాటు చేయడం చూస్తుంటే తిరుపతి పవిత్రతను ఏమాత్రం పట్టించుకోవడంలేదని తీవ్రంగా విమర్శించారు. చంద్రబాబు నాయుడుకు తిరుమల తిరుపతి పవిత్రత పైన గౌరవం ఉంటే తక్షణమే తిరుపతిని మద్యరహిత ప్రాంతంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎన్నికల హామీల్లో భాగంగా ముఖ్యమంత్రి ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. తిరుపతిని మద్యరహిత ప్రాంతంగా ప్రకటించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేయాల్సి ఉంటుందని వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో విజయలక్ష్మి, హరిత, అలివేలు, పార్వతి, ప్రమీల, దుర్గమ్మ, జ్యోతి, మహాలక్ష్మి, సుశీలపార్వతి తదితరులు పాల్గొన్నారు.

గాంధీ మహాత్ముని జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రామకుప్పం: మండల అభివృద్ధి అధికారి కార్యాలయ ఆవరణలో మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి మరియు మాజీ మండల అధ్యక్షుడు ఆంజినేయ రెడ్డిల ఆధ్వర్యంలో బుధవారం తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు అధికారులు గాంధీ మహాత్ముని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ వారి కబంధ హస్తాలనుండి భారత దేశాన్ని విముక్తి కల్పించేందుకు అందరినీ ఏకతాటిపై నడిపించి స్వాతంత్ర్యం కోసం అహింసా మార్గంలో పోరాటాలు చేసి విజయం సాధించిన ఘనత ఆ మహాత్మునికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, సీతాపతి, రామకృష్ణప్ప, చిన్నికృష్ణ, చలపతి, మహమ్మద్ రఫీ, విజయ్ కుమార్ రెడ్డి, ఆదిల్ బాషా, మంజునాథ్, ఎంపీడీవో లక్ష్మీకాంత్, తహశీల్దార్ బాబు, ఏఎస్ఐ రెడ్డి శేఖర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. నగరంలోని గాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, నగర మేయర్ అముదా, చిత్తూరు ఎమ్మెల్యే జగన్మోహన్‌తో పాటు గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే జిల్లా టిడిపి కార్యాలయంలో టిడిపి నేతలు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో వైసీపీ నేత విజయేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. అలాగే పలు ప్రభుత్వ ప్రైవేటు, వివిధ పార్టీల కార్యాలయాల్లో ఈ వేడుకలు ఘనంగా జరిగాయి.

చిత్తూరులో మేయర్, ట్రాఫిక్ సిఐ మధ్య వాగ్వాదం

విశాలాంధ్ర-చిత్తూరు: చిత్తూరులో మేయర్ అముదా, ట్రాఫిక్ సీఐ మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా నగరంలోని గాంధీ సర్కిల్ లోఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించేందుకు నగర మేయర్ అముదా రావడం జరిగింది. అప్పటికే జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు చిత్తూరు ఎమ్మెల్యే తదితర ప్రజాప్రతినిధులు అందరూ గాంధీ సర్కిల్ వద్దకు రావడంతో ఆ ప్రాంతం వాహనాలతో నిండిపోయింది. ఈ సమయంలో నగర మేయర్ రోడ్డుపైనే తన వాహనాన్ని నిలిపివేయడంతో ట్రాఫిక్ సీఐ నిత్యబాబు అభ్యంతరం చెప్పారు. ప్రస్తుతం రోడ్డుపైన వాహనాలు ఎక్కువ ఉండడంతో స్థలం లేదని మేయర్ వాహన డ్రైవర్ సిఐకి చెప్పడంతో, వెంటనే వాహనాన్ని పక్కకు తీయాలని సిఐ ఆదేశించారు. దీంతో మేయర్ 10 నిమిషాల్లో వాహనాన్ని పక్కకు తీస్తామని చెప్పినా అందుకు సిఐ అంగీకరించక పోవడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అయితే నడిరోడ్డుపై ఈ ఘటన చోటు చేసుకోవడంతో అక్కడున్న వారందరు ఆశ్చర్యానికి లోనయ్యారు.

నేటి నుండి 12వ తేదీ వరకు తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో అక్టోబరు 3 నుంచి 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటలకు ఆలయంలోని శ్రీకృష్ణస్వామి ముఖ మండపంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరినీళ్ల, ఇతర పండ్ల రసాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. అదేవిధంగా రాత్రి 7 గంటలకు ఊంజల్‌సేవ నిర్వహిస్తారు. అక్టోబరు 12వ తేదీ విజయదశమినాడు రాత్రి 7:45 గంటలకు శ్రీపద్మావతి అమ్మవారు విశేషమైన గజ వాహనంపై ఊరేగి భక్తులకు దర్శనమిస్తారు.

ఆర్జిత సేవలు రద్దు: నవరాత్రి ఉత్సవాల కారణంగా 10 రోజులపాటు కల్యాణోత్సవం సేవను రద్దు చేయడమైనది. అదేవిధంగా 4, 11వ తేదీలలో లక్ష్మీపూజ, 12న ఊంజల సేవలను టీటీడీ రద్దు చేసింది.

శాంతి అహింస బాపూజీ ఆయుధాలు: నక్క భానుప్రియ

విశాలాంధ్ర-వెంకటగిరి: జాతిపిత మహాత్మా గాంధీ జయంతిని పునస్కరించుకొని వెంకటగిరి పురపాలక సంఘం కార్యాలయం నందు వెంకటగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మ గాంధీజీ తెల్లదొరలను శాంతి, అహింస అనే ఆయుధాలతో తరిమి కొట్టేందుకు ఎన్నో పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్ వైస్ చైర్మన్ బాలయ్య 4వ వార్డ్ కౌన్సిలర్ నారాయణ, 7వ వార్డ్ కౌన్సిలర్ చంద్రశేఖర్ రెడ్డి, 9వ వార్డ్ కౌన్సిలర్ కల్యాణి, 12వ వార్డ్ కౌన్సిలర్ గోపాలకృష్ణయ్య, 14వ వార్డ్ కౌన్సిలర్ శంకరయ్య, 16వ వార్డ్ కౌన్సిలర్ రాధమ్మ, 17వ వార్డ్ కౌన్సిలర్ పూజారి లక్ష్మి, 23వ వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాసులు, వైఎస్ఆర్ సిపి నాయకులు మురళి, రాజారెడ్డి, మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

నాటు తుపాకీ సహా ఇద్దరు స్మగ్లర్లు అరెస్టు

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా కేవీబీపురం మండలం సమీపంలోని అడవుల్లో 63 ఎర్రచందనం దుంగలతో పాటు, ఇద్దరు స్మగ్లర్లు ను అరెస్ట్ చేసి, వారి నుంచి అడవి జంతువులు వేటాడే ఒక నాటు తుపాకీని టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఇంచార్జి, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ఐపిఎస్., ఆదేశాలతో టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో కడప సబ్ కంట్రోల్ ఆర్ ఐ ఎం.చిరంజీవులు కు చెందిన ఆర్ఎస్ఐ ఎం. మురళీధర్ రెడ్డి టీమ్ సోమవారం రాత్రి కేవీబీ పురం మండలం పచారు మాను వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు. అప్రమత్తమైన టాస్క్ ఫోర్స్ సిబ్బంది వీరిని హెచ్చరించి చుట్టుముట్టి ఇద్దరిని పట్టుకున్నారు. వారిని కేవీబీ పురం మండలానికి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. వీరి వద్ద అడవి జంతువులను వేటాడే నాటు తుపాకీని స్వాధీనం చేసుకుని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ కేసును ఎస్ ఐ సీ హెచ్ రఫీ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన వారి కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నారు. ఈ ఆపరేషన్ లో స్థానిక అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రైవేటీకరిస్తే సహించేది లేదు

వామ పక్షాలు డిమాండ్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్లో మంగళ వారం విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటి రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నియోజక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబేటి చంద్రయ్య, నారాయణలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కి బంగారు గుడ్డు పెట్టే బాతులాంటి గని విశాఖ ఉక్కును కార్పొరేట్ కంపెనీకి కట్ట పెట్టాలని బిజెపి ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమని పేర్కొన్నారు. ఎంతోమంది కార్మికులు, ఎంతో కాలంగా పనిచేస్తూ లాభాల్లో పనిచేస్తున్న కంపెనీకి గనులు కేటాయించకుండా కృత్రిమ కొరత సృష్టించి అప్పుల్లోకి నెట్టి అమ్మేయాలనడం సరైనది కాదని పేర్కొన్నారు. విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు అనే వినాదంతో విశాఖ ఉక్కును సాధించుకునే క్రమంలో జరిగిన పోరాటాల్లో దాదాపు 32 మంది పైగా చనిపోవడం జరిగిందని తెలిపారు. అంతమంది ప్రాణత్యాగం చేసి సాధించుకున్న, విశాఖ ఉక్కును ఆ పోరాటంతో సంబంధం లేనటువంటి బిజెపి ప్రభుత్వం ఈనాడు అధికారంలో కి వచ్చి అమ్మతామంటే చూస్తూ ఊరుకునేది లేదని పేర్కొన్నారు. దానిని ప్రైవేటీకరణ కాని కుండా పోరాటాల ద్వారా నిలబెట్టు కొంటామని పేర్కొన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషాలు మాట్లాడుతూ విశాఖ ఉక్కును రక్షించు కోవడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ సంపదను కార్పొ రేట్లకు బీజేపీ ప్రభుత్వం దారా దత్తం చేస్తోంది అన్నారు. విశాఖ ఉక్కు కు ముడి సరుకు ను సొంత గనుల నుండి కేటాయించాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి అన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటి కరణ ను కేంద్ర ప్రభుత్వం విరమించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి శశి కుమార్, సిపిఐ పట్టణ కార్యదర్శి కాలేషా, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు సివిఎల్, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, సీనియర్ నాయకులు శీనయ్య, బాబు, వెంకటయ్య, సిపిఎం. సెంటర్ శాఖ కార్యదర్శి జోగి శివకుమార్, జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు బి.వి.రమణయ్య, ఆర్.శ్రీనివాసులు, సిఐటియు నాయకులు శ్రీనివాసులు, సురేష్, బిల్డింగ్ వర్కర్స్ నాయకులు పుట్టా శంకరయ్య, కెవిపిఎస్ నాయకులు అడపాల ప్రసాద్, బి.చంద్రయ్య, టి.రామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో కాంగ్రెస్ నిరసన

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం చిత్తూరు గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఏపీసిసి షర్మిలా రెడ్డి ఆదేశానుసారం ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పలుకు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు గాంధీ జయంతి సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గత పది సంవత్సరాలుగా దేశంలో కుల, మతాలు రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుతున్న ఫాసిస్టు రాజకీయాలు చేస్తున్న బిజెపికి వ్యతిరేకంగా నినాదాలు ఇస్తూ బిజెపి శక్తులు నుండి దేశాన్ని కాపాడాలని, రాజ్యాంగాన్ని రక్షించాలని, మతసామ రస్యం కాపాడాలని కోరుతూ మహాత్మా గాంధీ విగ్రహానికి విన్నవించారు. మహాత్మా బిజెపి ఫాసిస్ట్ శక్తుల నుండి ఈ దేశాన్ని కాపాడు అని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోటుగారి భాస్కర్ జిల్లా ఇన్చార్జి ఏపీసీసీ ఉపాధ్యక్షులు రాంభూపాల్ రెడ్డి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు టిక్కీరాయల్, సీనియర్ నాయకులు పరదేశి, గోవర్ధన్ రెడ్డి, ఉదయకుమార్, సురేష్, మదుకుమార్, లోకేష్, బాబు, శన్ముగం, ప్రవీణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి వేడుకలు ఎంపీపీ లతా బాలాజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గాంధీజీ చిత్రపటానికి ఎంపీపీ లతా బాలాజీ పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ గాంధీజీని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మీపతి, స్థానిక సర్పంచ్ ధనంజయవర్మ, మండల కో ఆప్షన్ నెంబర్ ప్రభాకర్ రెడ్డి, కేసిఎస్ చైర్మన్ పురంధర్, గుణవతి లోకనాథ నాయుడు, సిబ్బంది కృష్ణయ్య, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-పుంగనూరు: గాంధీ జయంతి వేడుకలను మున్సిపల్ చైర్మన్ హలీం భాష ఆధ్వర్యంలో బుధవారం రోజున ఘనంగా నిర్వహించారు మున్సిపల్ ఆవరణంలో ఉన్న గాంధీజీ విగ్రహమునకు పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ అలీ భాష మాట్లాడుతూ మన దేశ స్వతంత్రం రావడానికి ముఖ్యుడు దేశ సమగ్రత కొరకు పాటు బడిన ఆనాటి మహనీయుడు గాంధీజీ జయంతి వేడుక జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు నేటి సమాజం ఆయన అడుగుజాడల్లో నడుస్తూ దేశ రాష్ట్ర అభివృద్ధి కొరకు పనిచేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

తొట్టంబేడు మండలంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-తొట్టంబేడు: భారత జాతిపిత మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు తొట్టంబేడు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన సేవలు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు ఉన్నం. వాసుదేవ నాయుడు, ఈవో పీఆర్డీ తరుణాక్ష రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ మునిరత్నం సిబ్బంది పాల్గొన్నారు. కాగా తహసీల్దారు కార్యాలయంలో జరిగిన గాంధీజీ జయంతి వేడుకల్లో సర్వేర్వరు హరి, సీనియరు అసిస్టెంటు నారాయణ, సురేష్, రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు. మండల వనరుల కేంద్రంలో కూడా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఇక తొట్టంబేడు మండలంలో పలుచోట్ల గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించి ఆయనకు నివాళులు అర్పించారు.

మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి: ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

విశాలాంధ్ర-పలమనేరు: మహిళలు ఆర్థిక స్వాలంబన సాగించే దిశగా అడుగులు వేయాలని పలమనేర్ శాసనసభ్యులు అమర్నాథరెడ్డి పేర్కొన్నారు. పురపాలక సంఘ కార్యాలయ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో బుధవారం జరిగిన మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళా సంఘ సభ్యులను ద్దేశించి ఆయన ప్రసంగించారు. మహిళా సంఘ సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మార్కెటింగ్ సౌకర్యము మరియు విక్రయించే అవకాశం కల్పించుటకు ప్రభుత్వము మెప్మా బజార్లను నిర్వహిస్తున్న దన్నారు. పొదుపు సంఘాలకు బ్యాంకు రుణాలను ఇప్పించడమే కాకుండా వారు ఇతరులపై ఆధారపడకుండా ఆర్థిక స్వలంబన సాధించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇందులో భాగంగానే మహిళ అర్బన్ మార్కెట్లను ఏర్పాటు చేసి నాణ్యమైన వస్తువులను అందుబాటులోకి తేవడం మరియు మార్కెటింగ్ సదుపాయం కల్పించడంతో పాటు విక్రయించే అవకాశాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. అనంతరం మహిళా సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను ఆయన పరిశీలించారు. తదనంతరం మున్సిపల్ పారిశుధ్య కార్మికులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, మెప్మా సీఎంఎం వి.బాబా, సీఈవోలు జయంతి, ధనలక్ష్మి, ఎస్ఎల్ఎఫ్, ఆర్పీలు, పలమనేది బాలాజీ కో-ఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, తెలుగుదేశం పార్టీ నాయకులు కుట్టి, గిరి, సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, ఖాజా, కిరణ్, బిఆర్‌సి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సోమల మండలంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం

విశాలాంధ్ర-సోమల: సోమల మండలంలో ఉన్న 15 గ్రామపంచాయతీలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పనులు గుర్తించుటకు ప్రారంభ గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఈ గ్రామసభ నుండి చివరి గ్రామసభ జరిగే వరకు పంచాయతీ సంబంధించి పనులు కావలసినవారు ఫీల్డ్ అసిస్టెంట్, సాంకేతిక సహాయకులు ద్వారా గుర్తించిన పనులను చివరి గ్రామసభ ద్వారా తెలియజేయడ జరుగుతుందని అధికారులు తెలిపారు. ఈ సభలో ముఖ్యంగా చేయు పనులు గురించి చర్చించారు. రైతులకు మామిడి చెట్ల పెంపకం, భూమి సరిహద్దు గాడిగా తవ్వట, తమయొక్క పొలాల దగ్గరకు వెళ్ళడానికి దారి వేసుకోవడం, పొలాలలో మునగచెట్లు సాగు చేయడం, మౌలిక సదుపాయాలు హౌసింగ్ కొరకు ద్వార పేమెంట్ చేసుకోవచ్చు అని తెలిపారు. పూలతోట పెట్టు కొనుటకు అవకాశం ఉన్నదని తెలిపారు. రైతులు, ఉపాధి వేతన దారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నవారు.

సత్యవేడులో గాంధీజీకి ఘన నివాళి

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పంచాయతీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీకి అధికారులు ఘన నివాళులు అర్పించారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని గ్రామసర్పంచ్ మంజుల రమేష్, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రటరీ ముని రవి కుమార్ తదితరులు పంచాయతీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మంజుల రమేష్ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సాధనలో మహాత్మాగాంధీ అగ్రగన్యులుగా నిలిచారన్నారు. తదనంతరం స్వచ్ఛత హి సేవా కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా సత్యవేడు పట్టణం బీసీ కాలనీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంతంలో విస్తారంగా పెరిగిన పిచ్చి మొక్కలను సంబంధిత పారిశుద్ధ్య కార్మికులు తొలగించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ ఎస్సైగా మోసెస్

విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం ఎక్సైజ్ ఎస్సైగా బుధవారం ఎస్.మోసస్ పదవీ బాధ్యతలు చేపట్టారు. నెల్లూరు జిల్లా గూడూరు నుండి బదిలీపై కార్వేటి నగరంకు రావడం జరిగింది. కార్వేటి నగరంలో ఎస్సైగా పనిచేస్తున్న నాగరాజు కుప్పంకు ప్రమోషన్ పై సీఐగా బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఈఎస్ఐ మోషన్స్ మాట్లాడుతూ సర్కిల పరిధిలో ఎక్కడ నాటు సారా లేకుండా ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరం కొండారెడ్డిపల్లి సమీపంలోని అన్నా క్యాంటీన్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధురాలు మృతి చెందింది. రోడ్డు దాటుతున్న వృద్ధురాలను లారీ ఢీకొనడంతో ఈ ఘటన చోటుచేసుకుంది. ఎస్ఆర్ పురం చెందిన నాగమ్మ అనే వృద్ధురాలు బుధవారం ఉదయం కొంగారెడ్డిపల్లి వద్ద రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. దీంతో చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా చిత్తూరు ఆస్పత్రి తరలించగా అప్పటికే మరణించినట్లు వైద్యులు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు అండగా ఉంటాం

- గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు మున్సిపాలిటీలో పనిచేసే కార్మికులకు ఏదైనా సమస్య వస్తే వారి కుటుంబ సభ్యుడి లాగా ఆ సమస్యను పరిష్కరించేందుకు పాటుపడతానని గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ అన్నారు. గాంధీ జయంతి పురస్కరించుకొని స్వచ్ఛభారత్ మిషన్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమం ముగింపు సభ గూడూరు పట్టణంలోని మున్సిపల్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేశారు . గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం ముగింపు సభలో పాల్గొని ఇటీవల వరదలు సంభవించిన విజయవాడ నగరంలో ఉత్తమ సేవలు అందించిన గూడూరు మున్సిపాలిటీకి చెందిన 11 మంది కార్మికులకు ఎమ్మెల్యే సునీల్ కుమార్ పురస్కారాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ గూడూరు పట్టణాన్ని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచే మున్సిపల్ కార్మికులను తాను కుటుంబ సభ్యులుగా భావిస్తానని ఎల్లవేళలా వాళ్లకి అండగా నిలుస్తానని పేర్కొన్నారు . మున్సిపల్ శాఖ కార్మికులు సిబ్బంది వారి ఉత్తమ సేవలను అందిస్తూ పట్టణ అభివృద్ధికి సహకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు టిడిపి నాయకులు మున్సిపల్ శాఖ అధికారులు సిబ్బంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు .

వరద బాధితులకు నాయుడుపేట బలిజ సోదరులు సహాయం

విశాలాంధ్ర - నాయుడుపేట : ఇటీవల వరద ప్రభావంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న విజయవాడ వరద బాధితులకు బుధవారం నాయుడుపేట బలిజ సోదరులు తమ సహాయాన్ని సూళ్లూరుపేట శాసనసభ్యురాలు నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు చేతుల మీదుగా అందజేశారు.ప్రజలు ఇబ్బందుల్లో ఉన్న ప్రతిసారి స్పందించే పగడాల శివప్రదీప్,ఆకుల కుబేరుమని తోపాటు గాజుల మోహన్,కొరివి లక్ష్మీనారాయణనానబాల సుబ్బారావు,హంస పృథ్వీ చంద్,జలంధర్,తదితరులు తిరుపతి మాజీ పార్లమెంట్ సభ్యులు నెలవల సుబ్రహ్మణ్యం ను అయినా నివాసం వద్ద శాలువాలతో సత్కరించారు. 1,51,116 రూపాయలను చెక్కు సీఎం రిలీఫ్ ఫండ్ కు శాసనసభ్యురాలుకు అందజేశారు. వీరిని నిలవల విజయశ్రీ పార్థసారథి దంపతులు ప్రత్యేకంగా అభినందించారు.

గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం

-మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మా గాంధీ ఆశయాలను కొనసాగిద్దామని శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని తేరువీధిలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ త్యాగాలను బియ్యపు మధు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, ఉత్తరాజీ శరవణ, కంఠా ఉదయ్ కుమార్, మున్నా, జయ శ్యామ్, పులి రామచంద్ర, పెరుమాళ్, గణేష్, ధన, జీవీకే రెడ్డి, యానాదయ్య, మణి, శ్రీవారి సురేష్, ఆటో సురేష్, పత్తిమణి, వల్లం గోపి, ఫజల్, శీను, మల్లి, సాయి, నారాయణ, రవి, సుదరేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జాతిపిత జాడలో నడుద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మాగాంధీ జాడలో నడుద్దామని యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ అధ్యక్షులు హేమ కుమార్ పిలుపునిచ్చారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని బుధవారం శ్రీకాళహస్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ వారిచే మహాత్ముని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హేమకుమార్ మాట్లాడుతూ... వీరుల త్యాగఫలంతో నేడు మనం స్వేచ్ఛ వాయువులు పీలుస్తున్నాం అన్నారు. ఇదంతా జాతి నాయకులు చేసిన సేవ అన్నారు. నేడు మనం వాటిని స్వేచ్ఛగా అనుభవిస్తున్నాం అన్నారు. ఇక లాల్ బహదూర్ శాస్త్రి చేసిన సేవలు మరువలేనివన్నారు, ఈ ఇద్దరు నేతలను స్మరించుకోవడం అదృష్టంగా భావిస్తున్నట్లు హేమకుమార్ అన్నారు. అనంతరం విద్యార్థులకు చాక్లెట్లు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరి, ఉపాధ్యాయులు, యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ సభ్యులు పాల్గొన్నారు.

టెట్ సెంటర్ పరిశీలన

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక నారాయణ ఇంజనీరింగ్ కళాశాలలోని టెట్ (టీఈటీ) పరీక్షా సెంటర్ను బుధవారం తిరుపతిజిల్లా పరిశీలకుడు ప్రసన్నకుమార్ పరిశీలించారు. గురువారం నుంచి నిర్వహించనున్న పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకుఅవసరమైన వసతులను కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచనలు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట మల్లికార్జున్ రావు, సనత్ కుమార్ తదితరులు ఉన్నారు.

తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణం లోని ఎస్ కే ఆర్ డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్నా ట్రాన్స్ఫార్మర్ ను మోటార్ బైక్ అదుపు తప్పి ఢీ కొనడంతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది.స్థానికుల సహాయంతో గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు.విద్యార్థులు ఓ కాలేజ్ లో చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

విశాలాంధ్ర -పిచ్చాటూరు : జాతిపిత మహాత్మా గాంధీ155 వ జయంతి సందర్భంగా బుధవారం పిచ్చాటూరు వృద్ధుల సంక్షేమ కేంద్రం నందు రిటైర్డ్ ఎంఈఓ గిరి ప్రసాద్ మరియు నిర్వాహకులు త్యాగరాజు ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ జీవిత చరిత్ర గురించి, ఆయన ఆశయాలు, చేసిన సేవలు, పోరాడిన ఉద్యమాల గురించి వృద్ధులకు వివరించడం జరిగింది. వృద్ధుల ఆరోగ్యంపై, పరిశుభ్రత పై, సలహా సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం వృద్ధులకు పండ్లు,స్వీట్లు పంచి పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు త్యాగరాజు, యోగా తెరపిస్ట్ ఏ. మీనా,నర్సు అశ్విని, తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

నివాళులర్పించిన వెలంపాటి. కార్తీక్ రెడ్డి

విశాలాంధ్ర - బాలాయపల్లి : భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అత్యంత ప్రసిద్ధ వ్యక్తి అయిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ కి వైఎస్సార్సీపీ నాయకుడు కాంట్రాక్టర్ వెలంపాటి. కార్తీక్ రెడ్డి బుధవారం నివాళులర్పించారు. బాలాయపల్లి మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఉన్న మహాత్మా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాపు జీవితం సత్యం, సామరస్యం, సమానత్వంపై ఆధారపడిన ఆదర్శాలు ప్రజలకు ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జాతిపితగా కీర్తించబడిన మహాత్మా గాంధీ సత్యం, అహింస సూత్రాలను దృఢంగా అనుసరించారని తెలిపారు. ఈ సూత్రాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని తరాల రాజకీయ నాయకులు, కార్యకర్తలను ప్రేరేపించాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో వెలుగు సీసీ లు అరవ సురేఖ, ఇందిరా,అకౌంటెంట్ సుధా రాణి,ఉపాధిహామీ ఈసీ కరుణాకర్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ పెంచలయ్య వి వో ఏ లు సౌభాగ్య లక్ష్మి పాల్గొన్నారు

వారాహి యాత్రను విజయవంతం చేయండి:.తోట కృష్ణయ్య

విశాలాంధ్ర-వెంకటగిరి: అఖిలభారత జనసేన మీడియా అధికార ప్రతినిధి మరియు ఏపీ టిట్కో చైర్మన్ గారైన శ్రీ వేములపాటి అజయ్ కుమార్ ఆదేశాల మేరకుజనసేన అధినేత గారైన శ్రీ పవన్ కళ్యాణ్ అధ్యక్షతనతిరుపతిలో మూడు గంటలకు వారాహి బహిరంగ సభ బాలాజీ నగర్ జ్యోతిరావు పూలే సర్కిల్ నందు జరుగును కావున వెంకటగిరి నియోజకవర్గంలోని జనసైనికులు నాయకులు వీర మహిళలు అందరూ హాజరై పై కార్యక్రమాన్ని విజయవంతముగా చేయాలని తోట కృష్ణయ్య పిలుపునిచ్చారు

ఘనంగా మహాత్మ గాంధీజయంతి వేడుకలు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలో మహాత్మా గాంధీ155వ జయంతి వేడుకలను ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు టీజీ వెంకటేష్,రాష్ట్ర అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ ల ఆదేశాల మేరకు బుధవారం ఆర్యవైశ్య మహాసభ తిరుపతి జిల్లా రూరల్ అధ్యక్షులు గూడూరు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో నాయుడుపేట లోని శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహాత్ముని చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం ర్యాలీగా పార్క్ లో ఉన్న గాంధీ విగ్రహం వద్దకు చేరుకొని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మిఠాయిలు పంచిపెట్టి మహాత్ముని స్మరించుకున్నారు. సత్యమేవ జయతి అంటూ శాంతి మార్గాన స్వాతంత్రాన్ని సాధించిన మహాత్మునికి జేజేలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య మహాసభ నాయకులు పాల్గొన్నారు.

గాంధీ తత్వాన్ని ఆచరిద్దాం

విశాలాంధ్ర -పిచ్చాటూరు : మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పిచ్చాటూరు ఇందిరా నగర్ లో 1993 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రిటైర్డ్ ఎంఈఓ రామలింగం, రిటైర్డ్ ఉపాధ్యాయులు జయరాం, శ్రీనివాసన్, హిందీ పండిట్ మల్లీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెచ్ఎం నాగయ్య మాట్లాడుతూ అహింసా మార్గంలో నడిచి అందరికీ ఆదర్శంగా నిలిచిన జాతిపిత మహాత్మా గాంధీ తత్వాన్ని ఆచరిద్దామని వివరించారు. అనంతరం పేదలకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి, 1993 బ్యాచ్ పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గ్రామసభను బహిష్కరించిన సచివాలయ సిబ్బంది

విశాలాంధ్ర -ఏర్పేడు: ఏర్పేడు మండలం మోదుగులపాలెం గ్రామపంచాయతీలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా జరిగిన గ్రామ సభను సచివాలయ సిబ్బంది అయిన డిజిటల్ అసిస్టెంట్, దామోదర్ రెడ్డి మరియు వెటర్నరీ అసిస్టెంట్ హరి వీరిద్దరూ బుధవారం గ్రామ సర్పంచ్ జయరామయ్య అధ్యక్షతన జరిగిన గ్రామ సభలో పింఛను విషయమై గ్రామస్తులతో దురుసుగా ప్రవర్తించి సర్పంచి మరియు పంచాయతీ కార్యదర్శులపై తిరగబడి గ్రామసభను బహిష్కరించి వీరిద్దరూ వెళ్లిపోయారని గ్రామ సర్పంచ్ ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సభలో ఒకటవ తారీఖున అందవలసినటువంటి పింఛను సచివాలయ సిబ్బంది సరిగ్గా, సకాలంలో పంపిణీ చేయడం లేదనే విషయమై గ్రామస్తులు లేవనెత్తారు. దీంతో సచివాలయ సిబ్బంది అయినా డిజిటల్ అసిస్టెంట్ కే దామోదర్ రెడ్డి మరియు వెటర్నరీ అసిస్టెంట్ హరి వీరిద్దరూ గ్రామస్తులతో గొడవ పెట్టుకున్నారు. దీంతో సర్పంచి మరియు పంచాయతీ కార్యదర్శి సర్ది చెబుతున్నా కూడా వినకుండా, మళ్లీ గొడవ పెట్టుకున్నారని సర్పంచ్ తెలిపారు. దీనిపై జిల్లా కలెక్టర్ జిల్లా పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేశామని తెలిపారు

స్వాతంత్ర్య సమరయోధునికి సన్మానం

విశాలాంధ్ర - నాయుడుపేట : 1940 సంవత్సరంలో మహాత్మా గాంధీ నాయుడుపేట పట్టణానికి వచ్చిన సందర్భంగా ఆయనతో కలిసి స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొన్న పట్టణానికి చెందిన మిరియాల వెంకటనారాయణ ను గాంధీజయంతి సందర్భంగా నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి సన్మానించారు. ఈసందర్భంగా మిరియాల వెంకటనారాయణకు తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి శాలువా కప్పి,పూలమాలవేసి ఘనంగా సన్మానించారు. మిరియాల వెంకటనారాయణకు స్వాతంత్ర సమరయోధుడు గా గుర్తింపు ఉంది. ఆయన తండ్రి గోవిందయ్య మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ తో కలిసి స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని సేవలందించారు. గాంధీ జయంతి సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి పట్టణానికి చెందిన 95 ఏళ్ల వయసు గల మిరియాల వెంకటనారాయణను సన్మానించడం తనకు సంతోషంగా ఉందని మాజీ ఏఎంసి చైర్మన్ తంబిరెడ్డి జనార్ధన్ రెడ్డి తెలియజేశారు. తంబిరెడ్డి వెంట గోవా మాధవయ్య తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: మొక్కలు పెంచి పచ్చదనంతో పర్యావరణం కాపాడుకుందామని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు సభ్యులు పిలుపు నిచ్చారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్టు వారు బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్వీయే ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మొక్కలు పెంపకం వలన జరిగే లాభాలను వారు వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏడుకొండలు, జిమ్మేర్, షాకీరాలీ, మోహన్, శేఖర్ నాయుడు, రాజేశ్వర్ రావు, నందగోపాల్, షఫీ, కేశవులు, మధు, విజయసారధి, గిరిప్రసాద్, విశ్వేశ్వర రెడ్డి పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహం ఆవిష్కరణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం తేరువీధిలో బుధవారం భారత జాతిపిత మహాత్మాగాంధీజీ విగ్రహాన్ని ఆయన జయంతిని పురస్కరించుకుని స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆవిష్కరించారు. ఇదే వీధిలో బిక్షాల గాలి గోపురం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహాన్ని దేవాంగ మండపం నిర్మాణం కోసం వైసీపీ హయాంలో తొలగించిన సంగతి తెలిసిందే. దేవాంగ మండపం నిర్మాణం పూర్తయినా గాంధీజీ విగ్రహం మాత్రం నాటి పాలకులు పున: ప్రతిష్ఠించలేదు. అయితే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యే కావడంతో గాంధీజీ విగ్రహంపై ప్రత్యేక దృష్టి సారించారు. గాంధీజీ జయంతిలోగా విగ్రహావిష్కరణకు చర్యలు తీసుకోవాలని ముక్కంటి ఆలయ అధికారులను ఆదేశించారు. ఆయన ఆదేశాల మేరకు ఆలయ అధికారులు ఆగమేఘాలపై గాంధీజీ విగ్రహ ఆవిష్కరణకు చర్యలు తీసుకున్నారు. దీంతో గాంధీజీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విగ్రహావిష్కరణ చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, టీడీపీ నేతలు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట

-గాలి మురళినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: తెలుగుదేశం కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని తొట్టంబేడు మండల టీడీపీ అధ్యక్షులు గాలి మురళినాయుడు చెప్పారు. జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం తొట్టం బేడు మండలం దిగువకొణతనేరిలో సర్పంచ్ గాలి బాలాజీనాయుడు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. మొదట గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రామసభను ఉద్దేశించి గాలి మురళినాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందచేస్తామన్నారు. ప్రజలందరూ ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఇక సర్పంచ్ బాలాజీ నాయుడు మాట్లాడుతూ... పంటలకు ఉపయోగపడే పంట కాలువలు, ఒరవ కాలువలు, పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ జనమాల కాంతమ్మ , సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ఎంజీఎం సమాజ సేవ ఆదర్శనీయం: బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఎంజీఎం సంస్థల సమాజ సేవ ఆదర్శనీయమని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కొనియాడారు. గాంధీజీ జయంతిని పురస్కరించుకుని దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని గాంధీవీధిలో ఎంజీఎం ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంజీఎం యాజమాన్యం విద్య, వైద్య రంగాలతో పాటు వివిధ రూపాల్లో సమాజ సేవ చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. శ్రీకాళహస్తిలో వందలాది మందికి ఉపాధి కల్పిస్తున్న ఘనత కూడా ఎంజీఎం యాజమాన్యానికే దక్కిందన్నారు. శ్రీకాళహస్తిలో ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ప్రస్తుతం గాంధీవీధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించినందుకు ఎంజీఎం ఆస్పత్రి డైరెక్టరు గుద్నూరు మయూర్ కు ఆయన ధన్యవాదాలు తెలియచేశారు. రాబోయే కాలంలో శుక్రబ్రహ్మోత్సవంలో ఇలాంటి వైద్య శిబిరం నిర్వహించాలని ఆయన సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒక సారి ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఇక ఎంజీఎం ఆస్పత్రి డైరెక్టరు గుద్నూరు మయూర్ మాట్లాడుతూ... ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పినట్లుగా రాబోయే కాలంలో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు తప్పకుండా నిర్వహిస్తామన్నారు. అలాగే ఎంజీఎం ఆస్పత్రిలో అన్నిరకాల వైద్య సేవలు 24 గంటలు ఉంటాయన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని గుద్నూరు మయూర్ కోరారు. ఈ కార్యక్రమంలో చెంచయ్య నాయుడు, కాసరం రమేష్, విజయకుమార్, గాంధీ వీధి యువకులు, ఎంజీఎం ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

గాంధీజీ అడుగు జాడల్లో నడుద్దాం

-వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత జాతిపిత మహాత్మాగాంధీ అడుగు జాడల్లో నడుద్దామని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపు నిచ్చారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో ఏపీ బీసీ సంఘం ఆధ్వర్యంలో బుధవారం గాంధీజీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... గాంధీజీ సత్యం, అహింస, ధర్మం ఆయుధాలుగా పోరాటం చేసి భారతావనికి బ్రిటీష వారి ఉక్కు సంకెళ్ల నుంచి విముక్తి కలిగించారని చెప్పారు. మనందరం కూడా గాంధీజీ బాటలో నడవాలని కోరుకున్నారు. గాంధీజీ ఆశయ సాధన కొరకు కృషి చేద్దామని బాలాజీ ప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మబ్బురామిరెడ్డి, శీను, మోహనరెడ్డి, రమేష్, వీరయ్య, బీసీ సంఘం నేతలు పాల్గొన్నారు.

గాంధేయ మార్గమే యువతకు శ్రీరామరక్ష

విశాలాంధ్ర- చౌడేపల్లి : గాందెయ్య మార్గమే యువతకు శ్రీరామరక్షని పలువురు అన్నారు బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండల వ్యాప్తంగా ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించారు అన్ని పాఠశాలలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు స్థానిక గాంధీ వీధిలోని ఆయన విగ్రహం వద్ద వాసవి సేవా సమితి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగాయి ఆర్యవైశ్య సంఘం నాయకులు బి కృష్ణమూర్తి ఆంజనేయులు మహేష్ నవత చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ ఫారమ్‌లోని కాపర్ చోరీ



విశాలాంధ్ర-దొరవారిసత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని కుప్పారెడ్డిపాలెం గ్రామ సమీపంలోని పంట పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫారము మంగళవారం రాత్రి చోరీకి గురైంది. స్థానికులు వివరాల మేరకు పంట పొలాల్లో ఉన్న 25 కేవీ విద్యుత్ ట్రాన్సారం మంగళవారం రాత్రి పగలగొట్టి గుర్తు తెలియని దుండగులు అందులో ఉన్న కాపర్ ను తీసుకెళ్లి వెళ్లిపోయారు. విషయం తెలుసుకున్న రైతులు స్థానిక సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేసి ఆపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఉంది చేశారు.

వైభవంగా జెండా మహోత్సవం

విశాలాంధ్ర-గూడూరు : ప్రతి ఏటా నవరాత్రులు ముందు గూడూరు పట్టణంలో వైభవంగా జెండా పండుగ నిర్వహిస్తారు. మంగళ వారం గూడూరు పట్టణంలో మహాలయ అమావాస్య సందర్భంగా శ్రీ ఆంజనేయ స్వామి వారి జెండా ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామి వారి చిత్రపటాన్ని ఉత్సవ కమిటి నిర్వాహకులు వారి వారి విధుల్లో మంగళ వాయిద్యాలు, తెనాలి బ్యాండ్లో, ఊరేగించారు. ప్రత్యేకంగా అలఘనాధ స్వామి దేవాలయం జెండా,, తూర్పు వీధి , కర్నాల వీధి , కోనేటి మిట్ట , గముళ్ల పాలెం , తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ఆర్చి లు , విద్యుత్ దీపంలంకరణ లు మిరుమిట్లు గోలిపాయి., ప్రశాంతంగా జెండా పండుగ జరిగింది. బేతల వేషాలు , అమ్మవారి వేషాలు , బ్యాండు మేళాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం రాష్ట్ర నలు మూలల నుండి ప్రజలు విచ్చేశారు .పోలీసులు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు.

గాంధీ పోరాడిన అహింసా మార్గమే

నేడు దేశానికి రక్ష

జిల్లా విశ్వనాథ్ సిపిఐ నగర కార్యదర్శి.

విశాలాంధ్ర-తిరుపతి: మహాత్మా గాంధీ పోరాడిన అహింసా మార్గమే ప్రస్తుతం దేశం అనుసరించాల్సిన అవసరమెంతైనా వుందని సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ అన్నారు. అక్టోబర్ 2వ తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకొని సిపిఐ తిరుపతి నగర సమితి ఆధ్వర్యంలో ఎం ఆర్ పల్లి సర్కిల్లో గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా విశ్వనాథ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ తమ ప్రాణాన్ని తృణప్రాయంగా భావించి ,అహింసా మార్గంలోనే ఉద్యమించి బ్రిటీష్ వారి బానిస సంకెళ్ళ నుంచి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. భారతదేశంలో అహింసకు మించిన ఆయుధం లేదని, ఓటుహక్కు, సత్యాగ్రహం ఈ ప్రజల చేతుల్లో రెండు ఆయుధాలని తెలిపారు. దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ,చంద్రశేఖర్ రెడ్డి రాధాకృష్ణ, నగర కార్యవర్గ సభ్యులు, ఎన్ డి రవి, ఎన్ శివ, కేవైరాజా ,పద్మనాభ రెడ్డి ఎన్ మంజుల, బండి చలపతి ఉదయ్ కుమార్ , నాగరాజు, ప్రవీణ్ ,నవీన్, వెంకటేష్, శ్రీను మహేంద్ర, రవి, హరి, కృష్ణ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గొట్టిప్రోలులో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలంలోని గొట్టిప్రోలు పంచాయతీలో బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గొట్టిప్రోలు ఎంపీటీసీ సభ్యులు పల్లమాల రామిరెడ్డి, సర్పంచ్ పరస వెంకటరమణయ్య ల ఆధ్వర్యంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నిర్వహించారు.తొలుత చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పునః ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.గ్రామపంచాయతీ ప్రజలుపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి పారిశుద్ధ్య కార్మికులకు అందించి,స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఉత్తమ పారిశుధ్య సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికులైన సంచి రమణయ్య పైడి వెంకటేశ్వర్లకు శాలువాలు కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాల్యాద్రి, తెలుగుదేశం పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,పలువురు నాయకులు పాల్గొన్నారు.

అంకాలమ్మ ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం పీవీ రోడ్డులో వెలసిన అంకాలమ్మ ఆలయంలో అమావాస్యను పురస్కరించుకుని బుధవారం మరాఠీపాళెం వాసులు అన్నదానం చేశారు. మూడేళ్లుగా మరాఠీ పాళెం వాస్తవ్యులు యశ్వంత్ రావు , బాలాజీ రావు, సత్యనారాయణ రావు, గణేష్ ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల అన్నదానం కోసం లోకేష్ యాదవ్, వెంకటనారాయణరావు, డాక్టర్ కృపనిధి, శివకుమార్, క్రాంతికుమార్, ఉపేందర్ రెడ్డి, రాఘవేంద్ర, గణేష్ బాబు, దామెర బాలకృష్ణ, వినీత్ రెడ్డి, నాగేష్, బాబ్జీ రావు, వినోద్ రావు, అశ్విని చైత్ర, అనూష, షర్మిళ, కృష్ణ ప్రియ, శ్రీరామ్, అరుణ్, భారత్, సాయి ప్రదీప్, బాలాజీ, ఓంకార్, నాగేంద్ర వరప్రసాద్, లీలామోహన, దిలీప్, మయూర్ ప్రసన్న, రాజేశ్వర రావు, ప్రదీప్ రావు, పరమేశ్వర రావు, శ్రవణ్ కుమార్, దినకర్ రెడ్డి, కార్తికేయన్, చేతలి శర్మ ,జయంత్ సింగ్, ఆనంద, దీపాన్షు యాదవ్, నారాయణ, హరిహర కుమార్, శివ ప్రసాద్ , వినోద్, కుమార్, సతీష్ సహాయ సహకారాలు అందించినట్లు వారు తెలిపారు, దాతలకు మరాఠీపాళెం వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రదోష నంది సేవలో డాలర్ దివాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డి సతి సమేతంగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ తో కలసి శ్రీకాళహస్తీశ్వర ఆలయం లో నిర్వహించిన ప్రదోహ నంది సేవలో పాల్గొన్నారు. మంగళవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రదోహ నంది సేవ జరిగింది. ఈ సేవలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాలర్ దివాకర్ రెడ్డి సతి సమేతంగా పాల్గొని శ్రీకాళహస్తీశ్వరుని జ్ఞాన ప్రసూనాంబికా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు అనంతరం ఆలయ అధికారులు పూజారులు కలసి డాలర్ దివాకర్ రెడ్డి దంపతులకు స్వామి వారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. ఈకార్యక్రమంలో మాధవ మహేష్, మునిశేఖర్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి ఆలయ ఏఈవో ధనపాల్ సస్పెన్షన్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఏఈవో ధనపాల్ ను సస్పెండ్ చేస్తూ కార్యనిర్వాహణాధికారి చంద్రశేఖర్ ఆజాద్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఏఈవో ధనపాల్ ప్రస్తుతం గోశాల పర్యవేక్షణ బాధ్యతలు చూస్తున్నాడు. ఆలయ ఈవో చంద్రశేఖర్ ఆజాద్ గోశాలను ఆకస్మికంగా తనిఖీ చేయగా అక్కడ చాలా లోపాలు కనిపించాయి. ఇందుకు బాధ్యునిగా చేస్తూ ధనపాల్ ను సస్పెండ్ చేశారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యేగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజయం సాధించడం... కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ధనపాల్ ను ప్రాధాన్యత లేని గోశాలకు బదిలీ చేశారు. అప్పటి నుంచి ఆయన అక్కడే విధులు నిర్వహిస్తూ ఉండేవాడు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నాడనే కారణంతో ధనపాల్ ను ఈవో చంద్రశేఖర్ ఆజాద్

గాంధీ నేర్పిన సూత్రం అహింసా మార్గం: నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర- సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకొని బస్టాండ్ సమీపం లో ఉన్న గాంధీ మందిరంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు,ముందుగా నెలవల విజయశ్రీ చేతులు మీదుగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి సమర్పించారు, ఈ సందర్భముగా నెలవల విజయశ్రీ మాట్లాడుతూ అహింసా మార్గం ద్వారా కూడా స్వాతంత్రం సాధించవచ్చునని చాటి చెప్పిన మహాత్ములు మన మహాత్మా గాంధీ అని ఆమె అన్నారు,ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్, టీడీపీ సెల్ అధ్యక్షుడు చిట్టేటి పెరుమాళ్, పార్థసారధి,టిడిపి నేతలు పచ్చువ మాధవ నాయుడు,వెంకీ యాదవ్, మేడా సాయి , అలవల శ్రీనివాసులు,బండారు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ పారి చందనా స్రవంతికి సన్మానం

విశాలాంధ్ర- శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ పట్టణ ఆర్థిక ,మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ డైరెక్టరుగా ఇటీవల నియామకమైన డాక్టర్ చందనా స్రవంతిని బుధవారం ఎంజీఎం గ్రాండ్‌లో ఆ హోటల్ అధినేత గుడ్లూరు మయూర్ ఘనంగా సన్మానించి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. డాక్టర్ చందనా స్రవంతికి ఈ నామినేటెడ్ పదవి దక్కడం తమకు ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనమాల గురవయ్య, పారి మధు, పాడేటి రవి, కలపాటి విజయ్ కుమార్, గుమ్మడి మురళి, రాజా, సుబ్రహ్మణ్యం, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాలెం పంచాయతీలో గ్రామసభ

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: వరదయ్యపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద గాంధీ జయంతి ని ఘనంగా నిర్వహించారు.సర్పంచ్ జ్యోతి,వార్డు సభ్యులు దొడ్డి సిద్దులయ్య,మునిభూషణమ్మ, ఈఓ బసిరెడ్డి గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో గాంధీ సేవలను స్మరించుకున్నారు. సమయపాలన, అంకితభావం,క్రమశిక్షణ సచివాలయ సిబ్బంది అలవరచుకోవాలని ఈఓ బసిరెడ్డి అన్నారు.ప్రభుత్వ ఉద్యోగం ఓ వరం అని,తద్వారా ప్రజలకు మేలు చేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. పారిశుద్ధ్య కార్మికులకు ప్రధాని పాదపూజ చేసిన విషయాన్ని ఈఓ బసిరెడ్డి గుర్తుకు తెచ్చారు.స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బస్టాండ్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మావుదూరు మోహన్ రావు, భారత ప్రభుత్వం యువజన సర్వీసులు శాఖ,నెహ్రూ యువకేంద్రం చిత్తూరు వారి సౌజన్యంతో పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం చేపట్టారు.కార్యక్రమంకు హాజరైన వారిచే స్వచ్ఛ భారత ప్రతిజ్ఞను గుత్తి త్యాగరాజు చేయించారు.సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా ఆయన సేవలను తెలియజేస్తూ,పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత వహించాలి అన్నారు.దొడ్డి సిద్దులయ్య మాట్లాడుతూ గాంధీ పుట్టిన దేశం,రఘు రాముడు ఏలిన రాజ్యం,ఇది మమతకు సమతకు సందేశం అంటూ గానాన్ని ఆలపించి,చైతన్యం నింపారు.గుత్తి త్యాగరాజు మాట్లాడుతూ పరిశుభ్రతలో భాగంగా వీలైనంత వరకు పాలిథిన్ కవర్ల వాడకం తగ్గించుకోవడం అలవాటు చేసుకోవాలని,చెత్త కుండీలను వినియోగించుకుంటూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు.పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రసంశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్థులు పాల్గొన్నారు.

శ్రీ చెంగాళమ్మ ఆలయంలో

నేటి నుండి దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరుపేట లో వెలసి ఉన్న శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి ఆలయం లో నేటి నుండి 10 రోజుల పాటు శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు, ప్రతి రోజు పట్టణం లోని ఒక్కొక్క ప్రాంతం నుండి భక్తులు అమ్మణ్ణికి సారెను సమర్పించే విధంగా ఏర్పాట్లు చేశారు,అలాగే ప్రతి రోజు సాయంత్రం అమ్మణ్ణికి ప్రత్యేక పుష్పాలంకారణలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించనున్నారు, ఈ దసరా ఉత్సవాలలో అమ్మణ్ణి భక్తులు విరివిగా పాల్గొని వివిధరూపాలలో దర్శనమిచ్చే అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ సహాయక కమిషనర్ ప్రసన్న లక్ష్మి కోరారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ

విశాలాంధ్ర- ఏర్పేడు: క్రీడలతో మానసికంగా ఉల్లాసంగా ఉంటారని, శారీరకంగా దృఢంగా ఉంటారని ఐఐటి డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ అన్నారు ఐఐటి తిరుపతి ప్రాంగణంలో సెప్టెంబర్ 28 నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు సంయోగ్ టోర్నమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. తిరుపతి పరిసర ప్రాంతాల నుండి ఈ టోర్నమెంట్కు 13 ప్రతిష్టాత్మక కళాశాలల నుండి 700 మంది క్రీడాకారులు ఈ పోటీలకు హాజరయ్యారు. వివిధ కళాశాల నుండి వచ్చిన అథ్లెటిక్స్ క్రీడాకారులు క్రికెట్ క్రీడాకారులు అగ్రస్థానాల కోసం పోటీ పడ్డారు. అందులో విజేతగా నిలిచిన పలు కళాశాల విద్యార్థులకు ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులను అవార్డులను ప్రధాన చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఐఐటి డైరెక్టర్ అభినందించారు. క్రికెట్ విజేతగా ఎస్ వి సి ఈ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు నిలిచారు. వారిని ఐఐటి అధికారులు అభినందించారు. ఓవర్ ఆల్ అథ్లెటిక్స్ విజేతగా ఎంబి యూనివర్సిటీకి చెందిన రాజారెడ్డి నిలిచారు, బాలికల విభాగంలో అథ్లెటిక్స్ లో విజేతగా శ్రీఐటి కి చెందిన రూప విజేతగా నిలిచింది.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులకు శారీరకదృఢత్వం ఏర్పడుతుందన్నారు. క్రీడా సంస్కృతిని పెంపొందించడానికి ఐఐటి తిరుపతి నిబద్ధతను ఆయన ప్రశంసించారు.

ఘనంగా గాంధీ జయంతి

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్: పుత్తూరు బుధవారం ఎంబి రోడ్డులోని తన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ స్ఫూర్తితో నేటి యువత సమ సమాజ స్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పరమేశ్వర మంగళం ఎంపిటిసి శ్రీజ బాలాజీనాయుడు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి ఇ.రవి నాయుడు టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి జి.ధనపాల్, ఇంకా నాయకులు ఆరవ ప్రకాష్, జలకం నవీన్, కుమార్ రెడ్డి, మేఘనాథ్, చంద్ర యాదవ్, పోతుగుంట రమేష్, పాండురంగయ్య, పరంధామ్, సారథి, మణికంఠ పాల్గొన్నారు

నేటి నుంచి గుడిమల్లంలో దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర -ఏర్పేడు : ఏర్పేడు మండలంలోని గుడిమల్లం పరుశు రామేశ్వర స్వామి ఆలయంలో ఈనెల మూడో తేదీ నుండి 11వ తేదీ వరకు దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ప్రతి ఏడాది గుడిమల్లం ఆలయంలో దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. అందులో భాగంగా ఏడాది కూడా వైభవంగా జరుగుతున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు తెలిపారు. గుడిమల్లం ఆలయంలో జరిగే దసరా ఉత్సవాలకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి దంపతులను ఆహ్వానించినట్లు ఆలయ మాజీ చైర్మన్ గిరినాయుడు తెలిపారు.. అదేవిధంగా చిందేపల్లిలో వెలసిన పార్వతీ సమేత సిద్దేశ్వర స్వామి దేవాలయంలో కూడా దసరా చరన్ నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ 3 నుండి 11వ తేదీ వరకు వైభవంగా జరుగుతాయని ఆలయ ధర్మకర్త గంగలపూడి గిరిధర్ రెడ్డి తెలిపారు.

అత్యుత్తమ సేవలు అందించడమే లక్ష్యం

ఏపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

విశాలాంధ్ర-తిరుపతి: మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా వినియోగదారుల సేవే పరమావధిగా భావించి, విద్యుత్ ఉద్యోగులు వినియోగదారులకు మెరుగైన సేవలందించాలని ఏపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె.సంతోష రావు పేర్కొన్నారు. ఏపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయం (విద్యుత్ నిలయం)లో బుధవారం ఉదయం మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎండి మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జనకు మహాత్మా గాంధీ అహింసా మార్గంలోనే అనేక ఉద్యమాలను చేపట్టి, వాటిని విజయవంతం చేశారని తెలిపారు. ఉద్యమాల్లో గాంధీజీ అవలంబించిన మానవతావాదం, అహింస, శాంతి సిద్ధాంతాల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం వుందన్నారు. భారతదేశంలో మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించడం గొప్ప విషయమని వివరించారు. నేటి యువత గాంధేయ మార్గాన్ని అనుసరిస్తూ సమాజాభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు (ఎఫ్ఎసి) పి.అయూబ్ ఖాన్, వై.లక్ష్మీనరసయ్య, చీఫ్ జనరల్ మేనేజర్లు జె.రమణా దేవి, డి.ఎస్.వరకుమార్, కె.ఆర్. ఎస్. ధర్మజ్ఞాని, కె.ఆదిశేషయ్య, పి.హెచ్.జానకిరామ్, జనరల్ మేనేజర్లు వై.వెంకటరాజు, సి.ప్రసాద్, పి.మురళి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విశాఖ ఉక్కుపై పవన్ కల్యాణ్ స్పందించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విశాఖ ఉక్కు ప్రైవేటీకరణపై ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించాలని భారత కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి పి.మురళి డిమాండు చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా బుధవారం శ్రీకాళహస్తి పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 100 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పండుగ చేసుకున్నారన్నారు. అయితే ప్రధానమైన సమస్యలపై వారు స్పందించడం లేదన్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను ఆపుతామని... పూర్తిస్థాయి సామర్థ్యంతో నడుపుతామని ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కనీసం స్పందించడం లేదన్నారు. ఇది చాలా దుర్మార్గమన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు 4,200 మంది గేట్ పాసులు రిటన్ తీసుకున్నా.. రెగ్యులర్ ఉద్యోగులు 2,500 మందికి వీఆర్ఎస్ బలవంతంగా ఇళ్లకు పంపేదుకు చర్యలు తీసుకుంటున్నా... 500 మంది రెగ్యులర్ ఉద్యోగులను డిప్యూటేషన్ పై ఇతర సంస్థలకు బదిలీ చేయాలని ప్రయత్నం చేస్తున్నా... విశాఖ ఉక్కు భూములను కారు చౌకగా అమ్మి వేస్తున్నా... ఉక్కు పరిశ్రమ సామర్థ్యం 75 లక్షల టన్నుల నుంచి 40 లక్షల టన్నులకు తగ్గించి వేసినా. ..సొంత నిధులు కేటాయించకపోయినా... బ్యాంకు గ్యారంటీ ఇవ్వకపోయినా కనీసం స్పందించకపోవడం చాలా దుర్మార్గమన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ స్పందించకపోవడం చూస్తుంటే కేంద్రంలో నరేంద్ర మోదీకి భయపడి ప్రశ్నించే ధైర్యం లేక చేతులు కట్టుకొని కూర్చున్నారని అనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా వారు స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు పరిశ్రమలో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు... విశాఖ ఉక్కును సెయిల్‌లో విలీనం చేయమని కోరుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. అలాగే సూపర్ సిక్స్ హామీలలో ఏ ఒక్కటి అమలుపరచడం లేదని... హమాలీ కార్మికులకు సంక్షేమ చట్టం బోర్డు ఏర్పాటు చేయలేదని... రవాణా, ఆటో కార్మికులకు ఎలాంటి చర్యలు చేపట్టలేదన్నారు. బ్యాడ్జి కలిగిన ప్రతి కార్మికుడికి రూ. 15వేలు ఇస్తామని... వాహనాల కొనుగోలుకు 5శాతం రాయితీ ఇస్తామని ప్రకటించినా... ఇంతవరకు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీపై కూడా ఎలాంటి చర్యలు లేవన్నారు. మద్యం నూతన పాలసీ వలన మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని మురళి అభిప్రాయపడ్డారు. తిరుపతిని మధ్యరహిత ప్రాంతంగా ప్రకటించాల్సింది పోయి దాదాపుగా 32 మద్యం షాపులకు అనుమతి ఇవ్వడం దుర్మార్గం అన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే మద్యం నుంచి వచ్చే డబ్బులతో ప్రభుత్వాన్ని నడపాలని తెలుగుదేశం ప్రభుత్వం కూడా ప్రయత్నించడం చాలా సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు, పట్టణ కార్యదర్శి గోపి, మండల కార్యదర్శి ఎం.శివకుమార్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వైయస్ మణి, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కత్తి రవి, మునెమ్మ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాపాలను తవ్వుతున్న ఆజాద్

- గోపురాల దుకాణాలపై దృష్టి - వ్యాపారాలు చేస్తున్న ఉద్యోగులపై నిఘా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ నూతన ఇన్‌ఛార్జి ఈవో శీలం సూర్య చంద్రశేఖర ఆజాద్ పరిపాలనపై తన దృష్టి పెట్టారు. ఆలయంలోని అన్ని విభాగాల్లో జరుగుతున్న నిర్లక్ష్యం, అక్రమాలు, అవకతవకలపై దృష్టి సారించారు. 20 ఏళ్లుగా ఆలయంలో కీలకంగా వ్యవహరిస్తున్న ఏఈవో ధనపాల్ పై బుధవారం సస్పెన్షన్ వేటు వేశారు. గోశాల నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు ఆయన్ను సస్పెండ్ చేశారు. అంతేగాకుండా వైసీపీ పాలనలో నాలుగు గోపురాల వద్ద దుకాణాలు ఏర్పాటు చేయడం... కాంట్రాక్టు ఉద్యోగి ఒకరు తన భార్య పేరుతో దుకాణాలు ఉండడాన్ని ఈవో నిర్ధారించారు. రెగ్యులర్, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఎవరైనా టెండర్లలో పాల్గొన కూడదు. ఆలయంలో వ్యాపారాలు చేయకూడదనే నిబంధన ఉంది. ఈ నిబంధనను అతిక్రమించి ఒక ఉద్యోగి భార్య పేరుతో దుకాణాలు ఏర్పాటు చేయడం... విక్రయిస్తున్న సరుకులపై కూడా ఆయన నిఘా పెట్టారు. గతంలో ఆలయం పచ్చగడ్డి, పిడకలు, విభూది విక్రయించేది. అయితే నాలుగు గోపురాల వద్ద దుకాణాలు ఏర్పాటు చేసిన తర్వాత ప్రైవేటు వారికి అప్పగించడాన్ని కూడా ఈవో గుర్తించారు. అంతేగాకుండా ఆ దుకాణాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని పసిగట్టారు. వైసీపీ నాయకు లతో అంటకాగిన ఈవోలు.. అధికారులు, సిబ్బంది ఈ నిబంధనలను పట్టించుకో లేదు. సోషల్ మీడియాలో, కొన్ని పత్రికల్లో వీటిపై అభ్యం తరాలు వచ్చినా ఎవరూ స్పందించలేదు. ఇటీవలే ఈవోగా అదనపు బాధ్యతలు తీసుకున్న చంద్రశేఖర్ ఆజాద్ ఒక్కొక్కటిగా ప్రక్షాళన చేస్తున్నారు. పరిపాలనను గాడిలో పెట్టడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. ఆయన ప్రయత్నాలు ఎంతవరకు సఫలం అవుతాయో... తిరిగి రాజకీయ ఒత్తిళ్లు వస్తాయో తెలియదు కానీ... అధికార పార్టీ నాయకులు చేయాల్సిన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించడం సంతోషించాల్సిన విషయం. అంతేగాకుండా గత వైసీపీ పాలనలో జరిగిన ఇంజనీరింగ్ పనులపై కూడా ఆయన దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఒక అధికారి జ్ఞాన ప్రసూన సదన్ లోని ఒక గదిని శాశ్వతంగా నివాసం ఏర్పరచు కోవడం... అద్దె చెల్లించక పోవడం... ఇటీవలే ద్వారకా తిరుమల ఆలయానికి బదిలీ అయ్యారు. ఆ అధికారి హయాంలో జరిగిన పనులపై కూడా దృష్టి సారిస్తే ఎన్నో అక్రమాలు బయట పడే అవకాశాలున్నాయి. చంద్రశేఖర్ ఆజాద్ ఏం చేస్తారో వేచి చూడాలి.



ఖైదీలు సత్ ప్రవర్తనతో మెలగాలి

విశాలాంధ్ర-చిత్తూరు: ఖైదీలు సత్ ప్రవర్తనతో మెలగాలని,ఖైదీలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చునని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావు పేర్కొన్నారు. బుధవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక పాత కలెక్టరేట్ వద్దగల సబ్ జైల్ నందు ఖైదీల సంక్షేమ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తితో పాటు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ పద్మజ, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల, జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి, ట్రైనీ కలెక్టర్ హిమ వంశీ, జైల్ సూపరిండెంట్ వేణుగోపాల్ రెడ్డి సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఈ.భీమారావ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ విలువలు అవసరమని, ప్రతి మనిషికి ఉన్న విలువలను బట్టే సమాజంలో స్థానం ఉంటుందని తెలిపారు. గాంధీజీ ని మహాత్మా అని పిలుస్తామని అంతటి మహోన్నత స్థానాన్ని గాంధీ అందరి మనసులో ఏర్పరచుకున్నారని తెలిపారు. ఖైదీలు ఆవేశంలో చేసిన తప్పులతో జైల్‌లో శిక్షను అనుభవిస్తుంటే, మీ కుటుంబ సభ్యులు ఎంతో భాధను అనుభవిస్తున్నారని ఈ విషయాలను తెలుసుకొని మీలో మార్పు రావాలని తెలిపారు. జీవితంలో స్థిరపడాలంటే ఎటువంటి పరిస్థితులైన ఎదుర్కొనే స్థితిలో ఉండాలని డబ్బుతో పేరు రాదని కష్టపడితే మంచి స్థానానికి చేరుకోగలరన్నారు. ఖైదీలు ఉచితంగా న్యాయ సేవలను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా పొందవచ్చునన్నారు. ఖైదీల సంక్షేమములో భాగంగా జైల్‌లో శిక్ష అనుభవించే వారి కుటుంబ సభ్యులకు సంక్షేమ పథకాలు పొందేందుకు జైలు సూపరిండెంట్ ద్వారా దరఖాస్తు చేసుకున్నట్లయితే జిల్లా యంత్రాంగం ఇందుకు చర్యలు చేపడుతుందన్నారు. జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఖైదీలు జైల్ లోకి వచ్చిన తర్వాత వారి సంక్షేమం మా బాధ్యత అని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఖైదీల వారి కుటుంబ సభ్యులకు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. ఖైదీల యొక్క ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తామని తెలిపారు. ఖైదీల సమస్యలను మా దృష్టికి తీసుకురావాలని, అందుకు తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఖైదీలలో 10వ తరగతి పాస్ అయిన వారికి సర్టిఫికెట్లను అతిథుల చేతుల మీదుగా అందజేశారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖైదీలకు నిర్వహించిన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు.

నవోదయ విద్యాలయాల్లో 9 మరియు 11వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు

విశాలాంధ్ర-తిరుపతి: జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యా సంవత్సరమునకు 9వ మరియు 11వ తరగతి ప్రవేశానికై జాతీయ స్థాయిలో 08 ఫిబ్రవరి 2025న ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. యన్.విశ్వ నాథ్ రెడ్డి తెలియచేశారు. ఈ ప్రవేశ పరీక్షకు 2024-25 విద్యా సంవత్సరంలో ఏదైన ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన విద్యా సంస్థల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 9వ తరగతిలో మరియు 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు 11వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హుల అన్నారు. దరఖాస్తుల సమర్పించడానికి చివరి తేదీ 30 అక్టోబర్ 2024 అని తెలిపారు. మరిన్ని వివరాల కొరకు 8688888802 / 9399976999 ఫోన్ నంబర్లను సంప్రదించగలరు.

గాంధీ జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరు గ్రామ పంచాయతీకి సమీపంలో గల నారాయణాద్రి హాస్పిటల్‌కి వెళు మార్గమధ్యంలో పాత డంపింగ్ యార్డ్ వద్ద బుధవారం ఉదయం గాంధీ జయంతి సందర్భంగా మొక్కలను నాటే కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లాకలెక్టర్ వెంకటేశ్వర్, సుశీల దేవి, రూపారాణి, గిరి, రమేష్ బాబు, మమత రాణి, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.